ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

బర్త్‌డే అండ్ వెడ్డింగ్ కేక్స్
KARACHI BAKERY
మోజంజాహి మార్కెట్ సిండికేట్ బ్యాంక్
ఎదురుగా హైదరాబాద్ ఫోన్: 43502

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

వాట్లకు వాడుకానికి
మిన్నకంటు గురుంబుకోండి
గణేష్
రోలింగ్ షటర్సు
తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఇంజనీరింగ్ వర్క్సు
1-3-1024 శంకరమఠం సికింద్రాబాద్-3 ఫోన్ 77770

సంపుటి: 13 సంచిక 2 • సికిందరాబాద్ 1—10—1972 ఆదివారం * 8 పేజీలు : 20 పైసలు
(Inclusive of Excise Duty)

నవంబర్ 1 నుండి రాష్ట్రమంతటా విద్యుచ్ఛక్తి బిల్లులపై 10 శాతం సర్చార్జి

కొన్ని మినహాయింపులతో అమలు పరచడానికి విద్యుచ్ఛక్తి బోర్డు నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబరు 30 (పి టి ఐ)

విద్యుచ్ఛక్తి బిల్లుల మొత్తాలపై 10 శాతం సర్చార్జి అదనంగా వసూలు చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు నేడు నిర్ణయించినది

ఈ నిర్ణయం రాష్ట్రమంతటికీ వర్తిస్తుంది రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి వినియోగదారులందరికీ ఈ అదనపు భారం పడుతుంది

అయితే సర్చార్జి విధింపునకు లక్కింపబడిన బిల్లు మొత్తాలలో పిటిరీ అర్జీలు చేరవు శేషం విద్యుచ్ఛక్తి వినియోగానికి సంబంధించిన బిల్లు మొత్తాలపై మాత్రం పదిశాతం సర్చార్జి విధించారు

"లోటస్ సపోర్ట్" ఒకటి, రెండు వరాల కిందట వచ్చే వారికికూడా సర్చార్జి పడదు

1972 నవంబరు 1 నుండి విద్యుచ్ఛక్తి బిల్లు మొత్తాలపై సర్చార్జి అమలులోకి వస్తుంది

కోర్కెలు నెరవేరేదాక సమ్మె కొనసాగింపునకు హౌస్‌సర్జన్ల నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 30

హౌస్‌సర్జన్లు పోస్టుగ్రాడ్యుయేట్ల సమ్మెకు మద్దతుగా విజయవంతంగా కొనసాగిస్తున్నదని కార్యాచరణ సమితి నేడు ప్రకటించింది

తమ కోర్కెలు నెరవేరేదాకా సమ్మె కొనసాగించాలని నేడు ఉస్మానియా అసుపత్రిలో జరిగిన హౌస్‌సర్జన్లు పోస్టుగ్రాడ్యుయేట్ల సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు

అక్టోబర్ 4వ తేదీన గాంధీ ఆసుపత్రి హౌస్‌సర్జన్లు పోస్టుగ్రాడ్యుయేట్ల సర్వసభ్య సమావేశం జరుపాలని నిర్ణయించారు గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ ఎస్ ఆర్ స్వామి ప్రకటనను ఈ సమావేశంలో ఖండించారు

తమ సమ్మెపట్ల సానుభూతి వ్యక్తపరిచిన వైద్యవిద్యార్థులకు సివిల్ అసిస్టెంటు సర్జన్లకు వీరు కృతజ్ఞతలు తెలిపారు

నేడు జరిగిన పోస్టుగ్రాడ్యుయేట్ల సమ్మెకొనసాగింపునకు అనుకూలంగా వేసిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడుతున్నదని అధికార ప్రకటనను తెలిపింది

ప్రస్తుతం ఆసుపత్రులలో ఉన్న క్షేత్రాలలో 288 రూపాయల చొప్పున అక్టోబరు నెలలో కొనసాగుతుంది

సివిల్ అసిస్టెంటు సర్జన్ల మద్దతు

హౌస్ సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్ల కోరికలకు సివిల్ అసిస్టెంటు సర్జన్లు తమ పూర్తి మద్దతును నేడు తెలియజేసారు

అనుభవిలో వివిధ యాధా పరాంబరుగుతున్నదన్న అధికారుల ప్రకటనను అసి

(మిగతా 2వ పేజీలో)

స్వేచ్ఛా మార్కెట్‌లో అమ్మే చక్కెర ధర మార్చరాదని నిర్ణయం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30 (యు ఎన్ ఐ)

స్వేచ్ఛా మార్కెట్‌లో అమ్మే చక్కెర ధరను అక్టోబరు నెలకు మార్చరాదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ అధికార ప్రకటనను తెలిసింది

ప్రస్తుతం అమలులో ఉన్న క్వింటాలుకు 288 రూపాయల ధర అక్టోబరు నెలలో కొనసాగుతుంది

పాకిస్తాన్‌కు అభివృద్ధి సంస్థ రుణ సహాయం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30 (యు ఎన్ ఐ)

ముడిపదార్థాలు, విడిభాగాలు మొదలైనవి దిగుమతి చేసుకొనేందుకుగాను 37 కోట్ల 90 లక్షల రూపాయలమేర పాకిస్తాన్‌కు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ రుణ సహాయం మంజూరు చేసింది

అక్టోబర్ 27న ఇందిర భూటాన్ పయనం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30 (యు ఎన్ ఐ)

భూటాన్ రాజు జిగ్మి దోర్జి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ప్రధాని శ్రీమతి ఇందిర 27న భూటాన్‌కు వెళతారు

ఆమె అక్టోబర్ 2వ న న్యూఢిల్లీకి తిరిగి వస్తారు

ధాన్యం సేకరణ ధరల పై జాతీయ సలహామండలి సభ్యుల అసంతృప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (పి టి ఐ)

1972-73 సంవత్సరంలో ఖరీఫ్ పంటలకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫార్సు చేసిన హెక్టార్ మీటు ధరలు తక్కువగా ఉన్నాయని ఆహార ధాన్యాల సంస్థపై జాతీయ సలహా మండలి అనధికార సభ్యులలో అధిక సంఖ్యాకులు అభిప్రాయం వెలిబుచ్చారు ధాన్యం సేకరణకు నిర్ణయించిన లక్ష్యాలు కూడా అధికంగా ఉన్నాయని భావించారు

అధికోత్పత్తి సాధనకై రైతులను ప్రోత్సహించడం కోసం కమిషన్ సిఫార్సు చేసిన ధరలను కొంత హెచ్చించాలని నిన్న జరిగిన జాతీయ సలహామండలి సమావేశంలో అనధికార సభ్యులు సూచించినట్లు ఆహారాలు ప్రతినిధి ఒకరుచెప్పారు అనధికార సభ్యులలో ఒక్కరుమాత్రం మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తూ, కమిషన్ సిఫార్సు చేసిన ధరలు సహేతుకంగా ఉన్నాయని అన్నారు

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి ఆర్యక్షుడుగా ఉన్న సలహా మండలిలో మొత్తం 31 మంది సభ్యులు ఉన్నారు ఆహార ధాన్యాలు, చక్కెర వాణిజ్య రంగాలకు చెందిన ప్రతినిధుల 19 మంది అనధికార సభ్యులలో కొందరు పార్లమెంటు సభ్యులు కూడా ఉన్నారు అధికార సభ్యులలో ఆహారశాఖ సహాయమంత్రి వాణిజ్యశాఖ మంత్రి ఆర్థిక మంత్రి, మరికొన్ని మంత్రిత్వశాఖల ప్రతినిధులు ఉన్నారు

లక్నో యూనివర్శిటీ మూసివేత

లక్నో, సెప్టెంబర్ 30 (పి టి ఐ)

విద్యార్థుల అలరి దృష్ట్యా నేటి ఉదయం లక్నో విశ్వవిద్యాలయాన్ని నిరవధికంగా మూసివేసిన దరిమిలా వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రారు కార్యాలయాలను దగ్ధం చేయడానికి యత్నం జరిగింది



దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి ఎన్ కౌల్ (ఎడమనుండి మూడవవారు) సెప్టెంబర్ 30 న జంటనగరాల పత్రికా విలేకరులతో ముచ్చటించినప్పటి దృశ్యం.

ధాన్యం సేకరణ ధర పెంచుతూ ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30 (పి టి ఐ)

రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నేడు ధరలు 1972-73 సంవత్సరపు ఖరీఫ్‌పంటల సేకరణలయ్యాక గురించి వ్యవసాయ ధరల కమిషన్ చేసిన సిఫార్సులను అంగీకరించింది

40 లక్షల టన్నుల బియ్యం 8 లక్షల టన్నుల మొత్తం ధాన్యాలు ఖరీఫ్ పంట నుండి సేకరించాలని వ్యవసాయ ధరల సంఘం సూచించింది

ప్రస్తుతం క్వింటాల్ 54 అంతకు తక్కువ ధర పలుకుతున్న ప్రాంతాలలో, సామాజిక కమి ఉత్తమరకాల ధాన్యంధర క్వింటాలుకు 2 రూపాయలచొప్పున 55 ఉంటే ఒక రూపాయిచొప్పున పెంచాలని వ్యవసాయ ధరలసంఘం సూచించింది

56 ఆపైన ధర పలుకుతున్న ప్రాంతాలలో ధర పెంచనక్కరలేదని సంఘం అభిప్రాయపడింది

కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్ సమావేశానికి అధ్యక్షత వహించారు

మొత్తం ధాన్యాలధరలు వ్యవసాయధరల సంఘం సూచించినదానికంటే కొంత ఎక్కువగా ఉండాలని సమావేశం అభిప్రాయపడినట్లు మంత్రి తెలియజేసారు

ధాన్యం సేకరణ ధరలను పెంచాలని వ్యవసాయ ధరల సంఘం సూచించినప్పటికీ చౌక డిపోల ద్వారా సరఫరా చేసే మొత్తం ధాన్యాల ధరల విషయంలోమాత్రం పరిస్థితి యథాతథంగా ఉంటుంది

బియ్యంపై పన్నుపన్నిధి ఇప్పుడు 20 కోట్ల నుండి 30 కోట్లదాకా పెరుగుతుంది

సేకరించే 6 లక్షల మొత్తధాన్యాలపై పన్నిధి మరో 6 కోటు అవుతుంది

సమావేశం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైనది రాత్రిగు గంటలదాకా కొనసాగింది ప్రధాని రాత్రి 9 గంటలకు తిరిగి వెళ్ళారు.

ఉపసంహారం చేయగా తత్ఫలితాలకు సంబంధించి ధాన్యసేకరణ జరుగుతుందని ఫిలులనుండి ఇరుగదనీ రబ్బి పంట నాటికి మార్పు అమలులోకి రాగలదని నిర్ణయాన్ని వివరిస్తూ మంత్రి శ్రీ అహమద్ అన్నారు

ప్రస్తుతం కన్పిస్తున్న మార్పులమధ్యలో విదేశాలనుండి ఆహార ధాన్యాల దిగుమతి చేయాలా వద్దా అనేదానిపై ఇప్పుడు ఏమీ చెప్పలేమని అన్నారు.

రొడీషియా సమస్యపై కౌన్సిల్‌లో మూడుసార్లు బ్రిటన్ వీటో ప్రయోగం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 30 (ఎ పి)

రొడీషియాలోని అల్పసంఖ్యాక శ్వేతజాతి విధ్వంసానికు వ్యతిరేకంగా బ్రిటన్ మరింత తీవ్రమైన చర్యకు గైకొనాలనే ఆఫ్రికా రాజ్యాల ప్రతిపాదనను భగ్నం చేయడానికి ఐదవ మందలో బ్రిటన్ గతరాత్రి మూడుసార్లు వీటో ప్రయోగించింది

రొడీషియాలో అత్యధిక సంఖ్యాకులైన ఆఫ్రికన్ ప్రజలు స్వాతంత్ర్యాన్ని ఏర్పాటుచేయాలనే విజ్ఞప్తికి సంబంధించిన రెండు తీర్మానాలపై బ్రిటన్ ముందు వీటో ప్రయోగించింది ఆ తరువాత అంటే మూడవసారి మొత్తం తీర్మానాన్ని వీటో చేసింది

ఇంతకుముందు బ్రిటన్ మొత్తం అరు సార్లు వీటో ప్రయోగించింది. 1966వ సంవత్సరంలో రొడీషియాలోని అల్పసంఖ్యాక శ్వేతజాతివర్గం తనకు తానుగా దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించుకుని తమది స్వతంత్ర ప్రభుత్వమని దేవ్వుకున్నప్పటినుండి ఆ సమస్యపైనే బ్రిటన్ వాటోను ప్రయోగించింది

అధిక సంఖ్యాక వర్గానికు పాలనాధికారం వహించే ప్రభుత్వం ఏర్పడేవరకు రొడీషియాను ఉంచాలని స్వాతంత్ర్యానికి గడువు నిర్ణయించ ఆఫ్రికా రాజ్యాలు ఒక తీర్మానం ప్రవేశపెట్టాయి దానికి అనుకూలంగా పదివోట్లు పడితుల్లో ఒక వోటు వచ్చాయి బెల్జియమ్ ఫ్రాన్స్ అమెరికా ఇటలీలు వోటింగ్‌లో పాల్గొనలేదు

రొడీషియా పై ఆర్థిక ఆంక్షలు విధించాలని భద్రతామండలి ఆమోదించిన తీర్మానానికి కట్టుబడి ఉండవలసి పరో తీర్మానానికి అనుకూలంగా 13 వోటు లాగా, ప్రతికూలంగా ఒక్క వోటు కూడా రాలేదు. బ్రిటన్‌తో పాటు అమెరికా కూడా వోటింగ్‌లో పాల్గొనలేదు

ఆ రెండు తీర్మానాలనూ గినీ, పోలాండ్ యూగోస్లావియా సూడాన్‌లు ప్రవేశపెట్టాయి.

త్వరలో జర్మనీ చైనా సంబంధాలు

బాన్ సెప్టెంబర్ 30 (యు ఎన్ ఐ)

పశ్చిమ జర్మనీ, చైనాలు త్వరలో రాయబార సంబంధాలు ఏర్పాటు చేసుకుంటున్నట్లు నిన్న ఇక్కడి అధికారికంగా ప్రకటించారు

చైనాతో మామూలు సంబంధాల స్థాపన అనంతరం రష్యాతో రక్షణ సంధికై యత్నాలు

జపాన్ ప్రధాని తనాకా ప్రకటన

టోక్యో సెప్టెంబరు 30 యు ఎన్ ఐ పి టి ఐ

కేవలం పరస్పర ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే కాక ఆసియాలోను, యావత్ ప్రపంచంలోను శాంతికి దోహదంచేసే ఉద్దేశ్యంతో జపాన్ చైనాతో మామూలు సంబంధాలు నెలకొల్పుకొన్నదని జపాన్ ప్రధాని తనాకా అన్నారు

పెకింగ్ నుండి తిరిగి వచ్చిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు

గతంలో జరిగిన దాని గురించి తలంచి తవిషయాలలో మనం ఏంచేయబోతున్నాం అనే విషయానికే తమ ఒప్పందం ప్రధాని టాన్-ఎన్-లై తమ చర్చలలో ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన చెప్పారు

చైనా నాయకులతో చర్చలు సుసాధ్యంగా జరగలేదని ఆయన అన్నారు

దౌత్య సంబంధాల స్థాపనకు చైనా పెట్టిన షరతులు మూడింటిని (పెకింగ్ ప్రభుత్వాన్ని చైనా ప్రజల చట్టబద్ధమైన ప్రభుత్వంగా గుర్తించడం తైవాన్ చైనాలో అంతర్భాగమని గుర్తించడం, తైవాన్-జపాన్ శాంతి సంధిని రద్దు చేయడం) జపాన్ పూర్తిగా అర్థం చేసుకున్నదని ఆయన అన్నారు

అయితే జపాన్-తైవాన్‌లమధ్య అనేక సంబంధాలను కూడా చైనా అర్థం చేసుకున్నదని ఆయన అన్నారు

చైనాతో మామూలు సంబంధాలు నెలకొల్పుకున్న దృష్ట్యా సోవియట్ యూనియన్‌తో శాంతిసంధి కి చర్చలకు జపాన్ ఇపుడు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు.

చైనాతో దౌత్యసంబంధాలకు అమెరికా-జపాన్ రక్షణ ఒప్పందం అడ్డు రాదని ఆయన అన్నారు

భారతదేశంగుండా సోవియట్ ఆయుధాల సరఫరా అసత్యం

హనోయ్ స్పష్టీకరణ

హనోయ్ సెప్టెంబర్ 30 (ఎ ఎఫ్ పి)

సోవియట్ ఆయుధాలు భారతదేశంగుండా ఉత్తర వియత్నామ్‌కు సరఫరా అవుతున్నాయంటూ దక్షిణవియత్నామ్ మంత్రి చేసిన ఆరోపణ పూర్తిగా అసత్యమని నిన్న ఇక్కడి అధికార ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు

సోవియట్ యూనియన్ ఆయుధాలను నౌకలలో భారతదేశానికి రవాణా చేస్తున్నదనీ అక్కడనుండి అటనిపిమానాలద్వారా వంపుతున్నారనే ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని ఆ ప్రతినిధి చెప్పారు

ఆంధ్ర పరిమితుల ఒప్పందానికి రష్యా ధ్రువీకరణ

మాస్కో సెప్టెంబరు 30 రాయిటర్

జీవన విధ్వంసక జీవజాల నిల్వలపై పరిమితులకు అంగీకరించిన అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని సోవియట్ యూనియన్ ధృవీకరించినదని టాస్‌వార్తా సంస్థ నిన్న ప్రకటించినది.

విద్యార్థులు నిర్మాణాత్మక ధోరణి అలవరచుకోవాలని మదన్ మోహన్ ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

వరంగల్, సెప్టెంబర్ 30

శాస్త్రీయ వైపరీత్యాలను చూచి నిస్పృహ చెందరాదనీ హింసాత్మక ధోరణులను దరిజేరనివ్వకుండా నిర్మాణాత్మక కార్యక్రమాలలో పాల్గొనాలనీ యువజన సంక్షేమం సాంకేతిక విద్యాశాఖల మంత్రి శ్రీ ఏ మదన్‌మోహన్ నేడు విద్యార్థులకు హితవు చెప్పారు

ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజి ఆవరణలోప్రత్యేకంగా ఏర్పాటయిన స్నాతకోత్సవంలో ఇంజనీరింగ్ పట్టభద్రులకు పోస్టుగ్రాడ్యుయేట్లకు ప్రదానం చేసిన తరువాత ప్రసంగిస్తూ శ్రీ మదన్‌మోహన్ పైవిధంగా అన్నారు

విద్యార్థులసమస్యలవిషయంలో వంటనే శ్రద్ధ వహించి పరిష్కారం చేయడానికి ఏదైనా ఒక యంత్రాంగం రూపొందించడం అవసరమని శ్రీ మదన్ మోహన్ సూచించారు

ఇంజనీర్ నిరుద్యోగ సమస్య సాంకేతిక నిపుణుల నిరుద్యోగ సమస్య శాస్త్రీయ మైనది మాత్రమేననీ, ఈ బెడద త్వరలో తొలగిపోతుందని శ్రీ మదన్‌మోహన్ ఆశాభావం వ్యక్తం చేసారు

వరంగల్‌లో విద్యాసంస్థలసంఖ్య పెరుగుతున్నందుకు ముఖ్యంగా ఇక్కడిసాంకేతిక విశ్వవిద్యాలయం అవతరించనున్నందుకు శ్రీ మదన్‌మోహన్ హర్షం వ్యక్తం చేసారు

కళాశాల ప్రిన్సిపాల్ (గ్రూప్ కెప్టెన్) శ్రీ ఎం. జె కృష్ణలానీ, కళాశాల పాలక మండలి సభ్యుడు శ్రీ జి. జి వి నాయుడు కూడా ప్రసంగించారు.

పదేళ్ళ నమ్మకకు
శుభాకాంక్షలతో
మీవంటి పేలాదిప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని అవిరళంగా చూరగొన్న మార్గదర్శి, ఈనాడు, మీ సేవలో తన పద కొండోఏట ప్రవేశిస్తున్నది. నిరంతర స్వయంకృషి ద్వారా, మార్గదర్శి నిజాయితీతో, దీక్షతో, ఇంకా ఎక్కువ ప్రయోజనాత్మకంగా, ఎప్పటికీ మీ సేవచేస్తూ ఉండాలనే వాంఛిస్తున్నది.
శుభప్రదమైన ఈ వార్షికోత్సవం రోజున మార్గదర్శి, గత దశాబ్దకాలంలో ఇంతటి సాటిలేని మేటి సంస్థగా కారకులైన సిబ్బందీ, ఏజెంట్లు శ్రేయోభిలాషుల సేవాపరంపరలను స్మరిస్తూ, తనకు తానై గర్విస్తున్నది. ఒక్కొక్కరికీ, మీ అందరికీకూడా, మరే మార్గదర్శి శుభాభినందనలు. హార్దికాంక్షలు.

m
మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు - సికిందరాబాదు
విశాఖపట్నం - విజయవాడ - గుంటూరు
డబ్బుకొనకపోనా మీ చింత ? మార్గదర్శి వున్నది మీ చెంత!

పంచాంగం

ఆదివారం, అక్టోబర్ 1

శ్రీ నిత్య శాలివాహన శకమాన పరీధావినామ సంవత్సర భాద్రపద కృష్ణ నవమి ఉదయం గం 10-59 నిం॥ వరకు తదుపరి దశమి పునర్వసు మధ్యాహ్నం గం 12-12 నిం॥ వరకు తర్వాత పుష్యమి వర్జ్యం రాత్రి గం. 8-14 నిం॥ నుండి గం 9-50 నిం॥ వరకు

ఉదయము ఏ కొత్త ప్రయత్నములకూ శుభముకాదు

ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములు, స్పెక్యులేషన్, కీడారంగ సంబంధ విషయములు గృహాపకరణలయందు మార్పులు, వ్యాపార సంబంధ విషయములు శుభ ఫలితములు వీయజాలవు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఉన్నతములకూ, గృహములు కొనుగోలు చేయుటకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగంలో పండి బంగారములు, స్టాకులు పేర్లు యథాతథముగా మండును నూనెలు, మానెగింజలు, వస్త్ర జనపనార ధర హెచ్చును

ఆంధ్రభూమి

ఆదివారం, 1 అక్టోబర్ 1972

కరువులు—కృత్రిమం, సహజం

వానలు లేని కారణంగా జలాశయాలు నీరు తరుగుతున్నందున జంటనగరాలకు మంచినీటినరఫరాలో రోజుకు ఒక కోటి గ్యాలను తగ్గించడం ప్రజలకు బాధాకరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శించడానికిగాని ప్రతిఘటించడానికిగాని నైతికంగా అస్కారం లేదు:- పరిసర గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే, జంటనగరాల పౌరులు చాలా అదృష్టవంతులు:- అవసరాలకు కావలసిన మేరకు వాళ్ళకు నీరు లభిస్తున్నది:- నగరంలోని కొన్నికొన్ని ప్రాంతాల ప్రజలకూ, పేదవర్గాల వారికీ, నీరు దొరక్క కటకటగా ఉన్నా, నీరు పొత్తిగా కరవుపడదని అర్థంకాదు:- సేకరణకు యిబ్బంది పడాలి:- అంతో యింతో ఆర్థిక స్తోమత ఉన్నవారు సబ్సిడీతో గృహాలకు నీటి సరఫరా లోటు లేదు:- కాలక్షేపం జరుగుతుంది:- నగర జీవనంలోని కిటుకు అదే:- వానచినుకు అనేది శీత వాతావరణం వేడెక్కి బాధిస్తున్నదిగాని, నీటి కొరత బాధపడి దాహార్తితో అలమటించవలసిన అగత్యం యింతవరకూ రాలేదు:- మున్ముందు సంగతి ఎవరూ చెప్పలేరు.

జంటనగరాలకు నీరు సరఫరాచేసే మూడు జలాశయాలూ [ఉస్మాన్‌సాగర్, హిమయత్‌సాగర్ మంజీరా] క్రమంగా కృశిస్తున్నాయి:- మంత్రి శ్రీ మానిక్‌రావుగారు పరిస్థితులను వివరిస్తూ, మున్ముందు సైతం వానలు కురియకపోతే, జలాశయాల నీటి సరఫరా కుదించుకుపోయే అవకాశం ఉందన్నారు:- ప్రస్తుతానికి "అందోళన పడవలసిన" దశ రాకపోయినా, నగర పౌరులు నీరు వృథా చెయ్యకుండా పొదుపు చెయ్యడం అవసరమన్నారు:- ముందు జాగ్రత్తకోసం ప్రత్యామ్నాయమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, కార్పొరేషన్‌వారు గొట్టం బావుల్ని తవ్విస్తారనీ, ధైర్యం చెప్పారు, మాట యిచ్చారు

నీరవారిని మినహాయిస్తే తక్కినవారికి అసౌకర్యం రాదు:- అర్హులు కొంచెం కష్టపడాలి తప్పదు:- ఐతే నగరంలోని అర్హులూ, పేదలూ, గ్రామీణ ప్రాంతాల పేదవారికంటె తక్కువ కష్టాలే ఎదుర్కొంటారు:- అంచేత ఎవరూ సణగవలసిన అవసరం లేదు:- భారీ పరిశ్రమలకు భారీగా నీటి సరఫరా అత్యవసరం: మన పులకంటె యంత్రాలకూ ఉత్పత్తికి ఎక్కువ నీరుకావాలి:- పరిశ్రమలను యిరుకులో పెట్టే పరిస్థితి రాకుండా ప్రభుత్వమే శ్రద్ధ వహిస్తుంది:- లేదా, పరిశ్రమల నిర్వాహకులే వాళ్ళ ఏర్పాట్లు వాళ్ళు చేసుకుంటారు:- మహానగరమా మరొకటా?

పొదుపరితనం వేరే సమస్య:- సరఫరా కుదించుకుపోతే, గృహాలలో పొదుపు దానంతట అదే వస్తుంది:- హోటళ్ళలో పొదుపు వస్తక్తి లేదు:- దుకాణాలు నిరాటంకంగా ఉంటాయి:- కొన్నింటిలో నీరు దొరకనే దొరకదు:- కొన్నింటిలో నీరు సరఫరా ఆగనే ఆగదు:- శ్రీమంతుల యిళ్ళలో "లాన్స్" [గరిక వచ్చమైదానాలు] పూల తోటలూ, వాటికి నీటి యిబ్బంది కలలో కూడా ఊహించరాదు:- అవి చలని నీటిలో తేలియాడుతూంటాయి

ఒక్క చినుకైనా వాన లేకపోవడం ప్రకృతి వైపరీత్యం:- తద్వారా సర్వత్రా నీటి కరువు అంతో యింతో తప్పదు:- జంటనగరాల ప్రజలు ఒక్కసారి గ్రామీణ ప్రాంతాలను తలుచుకోవాలి:- పొదుపరితనం దుబారా అటుంచి, తాగడానికి గుక్కెడు మంచి నీరులేక జనం అలమటిస్తున్న ప్రాంతాలే అత్యధికంగా ఉన్నాయి:- ఉదాహరణకు కడప జిలానుండి వినవస్తున్న వార్తలు హృదయ విదారకరమైనవి:- మైళ్ళ కొలదీ నడిచి వెతికేగాని త్రాగడానికి కనీసం మురికి నీళ్ళు కూడా దొరకడం లేదట:- కంపు నీరు, మురికి నీరు, ఏది దొరికితే దానితో ప్రాణాలు నిలబెట్టుకుంటున్నారట:- తిండిలేక, నీరు లేక పశువులు చచ్చిపోతున్నాయి:- మనుషుల గతీ అంతే:- దైవ విధి అందామా, ప్రభుత్వ వైఫల్యం అందామా, మానవుడిపట సాటి మానవుడి క్రూరత్వం అందామా:- ఏమనుకుంటాడేమి. పరిస్థితి మారదుకదా:

నీటి కరువు అంటుంచుదాము:- దేశాన్ని నవరత్న ఖచితంగా అభివృద్ధి చేశామని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ నాయకమ్మన్యులు 25 సంవత్సరాలు గడచినా, గ్రామీణ ప్రజలకు కనీసం మంచినీటి సరఫరా సదుపాయం కల్పించకుండా, నేర్పుగా కాలక్షేపం చేశారు:- పోనీ నేటి తిండి కరువు, అధిక ధరలూ,- అవి ఎలా వచ్చాయి:- ప్రస్తుతం ఆహారధాన్యాలకు కొరత రాకూడదు:- వాటికి కరువు లేదు:- ఎంచేతంటే, వాన లేకపోయినా, యిది ఖరీఫ్ పంట చేతికి వచ్చే సమయం కాదుగదా:- వచ్చే డిసెంబరు నాటికిగాని ఖరీఫ్‌పంట మార్కెటులోకిరాదు.- వానలు సక్రమంగా కురిసినా అంతే. కురియకపోయినా అంతే:- కొరత వార డిసెంబరు తరవాత ప్రారంభం కావాలి:- ఇప్పటి వరకూ మార్కెటులో ఉన్నది క్రిందటి పంటల సరుకు:- క్రిందటి పంటలు సమృద్ధిగా పండాయి:- వాటిని ఎప్పటి దరలకే విక్రయించాలి:- దరలు ఎందుకు పెందారు:- ఎవరు పెంచుతున్నారు:- రెండు మాసాల క్రితమే షావుకార్లు ధరలు పెంచేశారంటే అర్థం ఏమిటి:- మార్కెటులోకి రాబోయే ఖరీఫ్ పంట దెబ్బతింటుందనీ, రబీ పంట సంగతి దైవాధీనమనీ, రెండు మాసాల క్రితమే అంచనా వేసుకున్నారు శేఠ్‌జీలు.

బయట వానలు కురియని సమయంలోనే తమ దుకాణాలలో కనకవర్షం కురుసుంది:- బడుగుప్రజల కన్నులనుండి కన్నీళ్ళు కురుస్తాయి:- అర్హులు కన్నీళ్ళను పెట్టజీలు కరెన్సీ నోట్లుగా మార్చి, యినప్పెట్టెలలో దాచుకోగలరు:- ప్రభుత్వోద్యోగుల జేబులలో కరెన్సీ నోట్లు పరిస్తాయి:- యిలాంటివి మానవుడి కర్కశహృదయ మెమూలు వర్షించే నోట్ల వానలు- కృత్రిమమైనవి:- సంపాన్ని బొబ్బలెక్కించేవి ఆహారధాన్యాల దొంగ రవాణాలను అరికట్టడానికి సర్వవిధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు ముఖ్యమంత్రిగారు:- నిజమేగాని అవి ఫలించడంలేదు - గుంటపుపులు పూస్తున్నాయి:- తిండి దినుసులధరలు వెండి బంగారాల ధరలతో పోటీ పడుతున్నాయి:- పాలకపక్షాల వారు మాత్రం ఉపన్యాసాలనూ, హామీలనూ, తొరుగా వర్షిస్తున్నారు:- యావత్ ప్రజల అశలు విశ్వాసాలు, చెట్లు, పశువులు, అన్నీ చచ్చిపోతున్నాయి:- రాష్ట్రంలోని 21 జిల్లాలలోను 19 జిల్లాలలో ఉన్నం లాడవిస్తున్నది:- ప్రకృతి కరుణించదు:- శేఠ్‌జీల వాపుకార ప్రభుత్వోద్యోగుల, ప్రవృత్తి మారదు:- కరువును రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నవారున్నారని ముఖ్యమంత్రిగారన్నారు:- కరువును పొంతిలాడం కోసం యినప్పెట్టెలు నింపుకోవడంకోసం మోటారుకార్లూ నగలూ మొదలైనవి కొనుక్కోవడంకోసం వినియోగిస్తున్న ప్రజాకంటకుల సంగతి మిమిటి:- ఇద్దరిలోనూ ఎవరు ఎక్కువ నేరగాళ్ళు

నిరుటికంటె 10 లక్షల టన్నులు అధికంగా ధాన్యం సేకరణ

అధిష్ఠాన వర్గానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల హామీ : ధరమాత్రం పెంచాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30 (యు ఎన్ ఐ టి ఐ)

దేశంలోని పలు ప్రాంతాలలో అనావృష్టి వల్ల పంట తగ్గినా గత సంవత్సరంకంటె పది లక్షల టన్నుల అధికంగా అంటే 45 లక్షల టన్నుల మేర బియ్యం సేకరించగలమని పార్టీ అధిష్ఠాన వర్గానికి కాంగ్రెస్ ముఖ్య మంత్రులు నేడు హామీ ఇచ్చారు

అయితే, అధికం మొత్తంలో ధాన్య సేకరణకు అవకాశం కల్పించే నిమిత్తం, ధరల కమిషన్ సూచించిన స్థాయిని నైతం మించిన ధాన్యం సేకరణ ధరలు నిర్ణయించాలని ఆ ముఖ్య మంత్రులు కోరారు

సరసమైన ధరలకు సమృద్ధిగా ఆహార ధాన్యాలు సరఫరా చేయడానికి కల మార్గాలను పరిశీలించే నిమిత్తం పార్టీ అధ్యక్షుడు శంకర్ దయాళ్‌శర్మ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులు పరిశ్రంగ్‌కమిటీ సంయుక్త సమావేశంలో పాల్గొంటూ వారు ఆ విధంగా కోరారు

ఉత్పత్తి దారులకు ఎక్కువ ధరలు చెల్లిస్తే మళ్ళీ ఆ మేర మార్కెట్‌లో ధాన్యం ధర పెరగకుండా చూడడం అవసరమని వారు అభిప్రాయపడారు

వీలైనంత త్వరలో సేకరణ ధరలు ప్రకటించాలని ముఖ్యమంత్రులు అన్నారు

రైతులపై ప్రత్యక్షపన్ను విధించడం ద్వారా వీలైనంత వరకూ ఈ రంగంలో దళారులు లేకుండా చూడాలనేదేనని వారు నిర్ణయాలలో ముఖ్యమైనది

ఈ సమావేశం పూర్తికాగానే కేంద్ర మంత్రి వర్గం సమావేశమైంది ధాన్యం కాగా పండి రా పార్టీ లలో ధాన్య సేకరణ ధర క్వింటాల్ కు రెండు రూపాయలు పెంచాలని ఆహార ధాన్యాల ఉత్పత్తుల ధరల కమిషన్ చేసిన సిఫార్సులపై చర్చించవలసిన కేంద్రమంత్రి వర్గం సమావేశమైనట్టు కనిపించింది

సేకరణధర ఇప్పటికే క్వింటాల్‌కు 56 రూపాయలనుండి 57 రూపాయల వరకూ ఉన్న కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర అస్సామ్ బీహార్ వంటిరాష్ట్రాలలో అదర పెంచేందుకు సిఫార్సు చేయలేదు

ఆహారకొరత, ధరలపెరుగుదల సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడానికి కల మార్గాలనుగురించి పరిశీలించేనిమిత్తం ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసినట్టు అరంభంలో డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ అన్నారు

పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం చేసిన కొన్ని సూచనలపై ఈనెల 12వతేదీన పర్యాంగ్‌కమిటి చర్చించికొన్ని నిర్ణయాలు గైకొన్నదనీ వాటిని అమలు చర్యలకుసేసింది రాష్ట్రప్రభుత్వాలు కాబట్టి ముఖ్యమంత్రులు సమావేశం కావడం అవసరమని ఆయన అన్నారు

బరిపేటలో సుమారు 150లక్షల టన్నుల ఉత్పత్తి తగ్గే సూచన కనిపిస్తున్నదని అందువల్ల రబ్బీపంట ద్వారా దానిని భర్తీ చేసుకోవాలని కేంద్ర ఆహారమంత్రి పక్షుద్దీన్ అలీఅహ్మద్ చెప్పారు

వ్యవధి లేదంటున్న చోటుగా ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలనుకొంటామంది ముఖ్యమంత్రులు తమ అశక్తత ప్రకటించారు

బియ్యం మిల్లులు హల్లపనుండి గరిష్ఠ పరిమితిలో ధాన్యం సేకరించాలని మిల్లులు అడిన దానిలో పదిశాతంకంటె అధికంగా మిల్లులపట్ల దినవ్యాపారనీ ఆ సమావేశంలో అంగీకరించారు

బోకదర దుకాణాల సంఖ్యను పెంచుకునే పేలనంతమైన ప్రయత్నాలు, విని యోగపరుల సహకారం సహకార సంఘాలకు ధాన్యం కేటాయించాలనీ ముఖ్యమంత్రులకు సలహా ఇచ్చారు

బోకదర దుకాణాలవల్లజరిగే హేనవర్గాలకు అధికంగా ప్రయోజనం ఉండేటు చూడాలని అంగీకరించారు

రబ్బీపంట పెంచడానికి ప్రతిగ్రామంలోనూ ప్రత్యేక పథకాన్ని చేపడుతూనే అరటి కొబ్బరి మొదలైన వాటిని విరియోగం అధికమయేటు చూడాలని ముఖ్యమంత్రులు అభిప్రాయ పడారు

కాకినాడలో 5,459 లీటర్ల కిరోసిన్ స్వాధీనం

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (పి టి ఐ)

పౌరసరఫరాశాఖకు చెందిన కమిషనరేట్ అధికారులు నిన్న కాకినాడలోని ఒక హోల్‌సేల్ కిరోసిన్ దుకాణంపై దాడి చేసి 5,459 లీటర్ల కిరోసిన్‌ను స్వాధీనం చేసుకున్నారు

నిల్వలలో తేడాలున్నట్లు ఈ దాడిలో గుర్తించినది కంపెనీ యజమానిని అరెస్టు చేసి అత్యవసర సరకుల చట్టం కింద కేసు నమోదు చేశారు

అశోక ఆర్ట్స్ అకాడమీకి ప్రశంసలు

హైదరాబాద్ సెప్టెంబర్ 30

అశోక్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణ ఈ నెల 24వ తేదీన గాంధీభవన్‌లో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటుచేసింది

ముఖ్య అతిథిగా మంత్రి శ్రీ టి అంజయ్య విచ్చారు ఏపీ. ది ఆర్ట్స్ విక్టర్స్ అధిపతి తమ్మారెడ్డి కృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు ఆయన తన ఉపన్యాసములో అశోక్ ఆర్ట్స్ అకాడెమీ ప్రగతి కాదని ఎన్నో సంవత్సరాలనుండి కళాసేవ చేసూ ఎందరో కళాకారులను రంగస్థలానికి సినిరంగానికి పరిచయం చేసిందని అన్నారు. ఇటువంటి సంస్థలు ఎన్నో అవసరమని, దాని ద్వారా కళాకారులు అభివృద్ధిలోకి రాగలరని అంటూ కళాకారులు అందరూ

ప్రఖ్యాత కవి డాక్టర్ సి నారాయణ రెడ్డి కళాసేవ చేస్తున్నందుకు సంస్థ కార్యకర్తలను ఆశీర్వదించారు సంస్థ అధ్యక్షులు కళాజ్యోతి సంపాదకులు జాక్సు మంటరీ టి.ఎల్ రచయిత దర్శకుడు శ్రీ జయన్ అశోక్ సంస్థ తరపున చేసే కార్యక్రమాలు అద్భుతంగా జరిపిస్తూ ఉండడంలేదని చెప్పారు

సంస్థ తరపున కొంతమంది సాంకేతిక నిపుణులుగా, సినీరంగంలో ప్రవేశించడం సంతోషదాయకంగా ఉందన్నారు గౌరవ అతిథిగా సినిదర్శకుడు శ్రీ కృష్ణప్రసాద్ సంస్థ ప్రధానకార్యదర్శి శ్రీ భాగ్యకుమార్ వందన సమర్పణ జరిగింది ఆర్టనైజర్ శ్రీ వి వీరేశ్ అతిథులకు పుష్పగుచ్ఛాలు అందజేశారు విశ్వనాథ్ శ్రీ తోకకుమార్ అతిథులకు స్వాగతం పలకారు

అనిల్ మిమిక్రీ చేయగా సినీ నటకుమార రాధ నృత్య ప్రదర్శన ఇచ్చి నటి ప్రేక్షకుల్ని అలరించారు

సీతాఫల్ మండి పేరముషి సంఘ కార్యవర్గ ఎన్నికలు

హైదరాబాద్ సెప్టెంబర్ 30

పేరముష్టి సంఘం సీతాఫల్‌మండి ప్రదేశపు శాఖ కార్యవర్గానికి శ్రీ మిట్టపల్లి సోమమల్లయ్య అధ్యక్షుడుగాను శ్రీ నిత్యానాయణ ఉపాధ్యక్షుడుగాను, శ్రీ శంకరయ్య శ్రీ చంద్రయ్య కార్యదర్శి, సహాయ కార్యదర్శులుగాను ఎన్నికైనారు

బాలమ్‌రాయ్‌లో కల్లు సారా దుకాణాలు మూయించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి

సికిందరాబాద్, సెప్టెంబర్ 30

అక్టోబర్ 1 నుండి సికిందరాబాద్ కంటోన్మెంట్ పరిధిలో బాలమ్‌రాయ్‌లోని కల్లు సారా దుకాణాలు మూసివేయిస్తామని ఎక్సైజ్ మంత్రి శ్రీమతి పేరిని నాథ్ శాసనసభలో ప్రకటించినందుకు బాలమ్‌రాయ్ గుమివిజన సంఘం హర్షాన్ని వ్యక్తం చేసింది

కాని ఆయన ప్రకటనకు విరుద్ధంగా 1972-73 సంవత్సరంలోకూడా ఆ విధంగానే కొనసాగేటు ఇటీవల కల్లు సారా దుకాణాల వేలం జరగటంతో సభలకెంతో నిరాశ కల్గినన్నది

పరిస్థితిమార్చి నిర్మరించి ప్రభుత్వానికి ఆదాయం లభించేటట్లు చర్యలు తీసుకోవలసిందిగా అధికారులు కాబినేటర్ మంత్రిని బాలమ్‌రాయ్ ప్రజలు విన్నవించుకున్నారు

సికిందరాబాద్ నిస్సహాయులకు ఆసరాగా ఉన్న కల్లుదుకాణాలను తొలగించవద్దనేటట్లు ఉస్మానియా ఎక్సిడాన్సులను చేయలేకపోవటంపట్ల యువజన సంఘం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది

ఈ కల్లుసారా దుకాణాలను మూయించి ఆదాయాన్ని పారిశ్రామిక వాణిజ్యాలకై ఇవ్వాలనికూడా యువజన సంఘం కోరుతున్నది

గిరిజన సమస్యల సత్వర పరిష్కారానికై మంత్రి భీమారావు ఆదేశం

జూలూరుపాడు సెప్టెంబర్ 30

గిరిజనులకు సంబంధించిన వ్యాయ సమ్మతమైన సమస్యల పరిష్కారానికై సత్వర చర్యలు గైకొనవలసిందిగా రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ కె భీమరావు అధికారులను ఆదేశించారు

శ్రీ భీమరావు ఇటీవల జూలూరుపాడు కడెం ప్రాజెక్టు సందర్శించిన సందర్భంలో రేవోజిపేట గ్రామానికి చెందిన గిరిజనులు సమర్పించిన మెమొరాండాన్ని పురస్కరించుకొని ఆయన పై విధంగా ఆదేశించారు

రి జర్వు అడవినుండి ఇళ్ళస్థలాలు కేటాయించాలని సంబంధించిన అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా తమ గోడు వినేవారు ఎవరూ లేనించలేదని వారు మెమొరాండంలో పేర్కొన్నారు

నిర్మలలోని డివిజనల్ పౌరసప్లయ్ అధికారి శ్రీ వినిఅహమ్మద్, భద్రాచలం సమితి అధ్యక్షుడు శ్రీ కె వాగేశ్వరరెడ్డిలతో మంత్రి ఈ విషయమే చర్చించి అరిచారు

గృహనిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతూ పెద్దూరు బడనపల్లి గ్రామాలకు చెందిన హరిజనులు కూడా మంత్రికి విజ్ఞాపనపత్రం సమర్పించారు అవసరచర్యలు గైకొనవలసిందిగా ఆయన జిలాసా మీద సంక్షేమ శాఖాధికారిని ఆదేశించారు

సమితి అధ్యక్షుడు శ్రీ వాగేశ్వరరెడ్డి జిలా రెవిన్యూ అధికారి శ్రీ కె బాలగోపాల్, డివిజనల్ అధికారి శ్రీ వినీ అహమ్మద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వెంకటనారాయణ తహశీల్దారు శ్రీ ఎస్ ఎ గఫూర్ తదితరులు తొలుత మంత్రికి స్వాగతం చెప్పారు

హౌస్ సర్జన్ల సమ్మె

(ఇవ పేజీ తరువాయి

స్టైపెండు సర్జన్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ డి తిరుపతిరావు బయటపడారు

పని అధికారిక వారాన్ని ఇప్పుడుసివిల్ అసిస్టెంట్స్‌పై వేసుకున్నారని ఆయన అన్నారు

ప్రభుత్వం గనుక హౌస్‌సర్జన్ల డిమాండ్లను అంగీకరించని పక్షంలో హౌస్‌సర్జన్లకు మద్దతుగా వైద్య ఉద్యోగులు "పాక్షిక విరమణ" కు పిలుపనగలరని ఆంధ్ర ప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె గుడుమూర్తి నేడు ఒక ప్రకటనలో హెచ్చరించారని విశాఖపట్నం నుండి యు ఎన్ ఐ వారాసంస్థ తెలియజేసింది

పార్లమెంటు మాజీ సభ్యుడు కరయలాల్ మృతి

టపేండం సెప్టెంబర్ 30 (యు ఎన్ ఐ)

పార్లమెంటు మాజీ సభ్యుడు, ప్రముఖ వ్యాపారి శ్రీ ఎస్ వట్టనాథ కరయలాల్ నేడిక్కడ గుండెపోటువల్ల మృతిచెందారు ఆయన వయస్సు 75 సంవత్సరాలు

ఆయనకు ఇద్దరు కుమార్తెలున్నారు

స్వాతంత్ర్య యోధుల పెన్షన్ పథకం

హైదరాబాద్ సెప్టెంబర్ 30

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన స్వాతంత్ర్యయోధుల పెన్షన్ పథకంలో ప్రభుత్వం నిర్ణయించిన అర్హతగల కేసులలో గత ఆగస్టు 15 నుండి అమలులోకి వస్తుంది

స్వాతంత్ర్య పోరాటంలో మృతిచెందిన వారి కుటుంబాలకూ తదుపరి కాలంలో మృతిచెందిన వారి కుటుంబాలకు కూడా ఈ పెన్షన్ లభిస్తుంది

ఈ పెన్షన్ పొందే అర్హతగల వ్యక్తి జీవితకాలంవరకూ పెన్షన్ లభించబడుతుంది

ఇప్పటికే పంపించియున్న స్వాతంత్ర్య యోధులకు ఒక్కొక్కరికీ కనీసం 200 రూపాయల చొప్పున పెన్షన్ లభిస్తుంది

స్వాతంత్ర్యయోధులకు కుటుంబాలకు పెన్షన్ లభించవలసియున్న సమయంలో ఆ మొత్తం వంద నుండి రెండువందల వరకూ నిర్ణయించటం జరుగవచ్చు

తల్లి తండ్రి భర్త మృతి అనంతరం మరల వివాహమాడకు దా ఉన్న భార్య భర్త అవివాహితుల్లైన కుమారులు కొన్ని ప్రత్యేక సందర్భాలలో కుమారుడు వీరితో కుటుంబం మొత్తంపై ఒకవ్యక్తికిమాత్రమే పెన్షన్ లభిస్తుంది

కంటోన్మెంటు ప్రాంతం కార్పొరేషన్‌లో విలీనానికి యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి

సికింద్రాబాద్ సెప్టెంబర్ 30

సికింద్రాబాద్ కంటోన్మెంటు పాలకాన్ని పరిసర గ్రామాలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది

ఈ గ్రామపంచాయతీలు, కంటోన్మెంటు బోర్డు, నిధుల కొరత వల్ల ఈ ప్రాంతాలను అభివృద్ధి జేయలేక పోయాయి

జాంబియాలో చక్కెర సిమెంటు ఫ్యాక్టరీల ఏర్పాటుకు భారతసాయం

జాంబియా సెప్టెంబర్ 30 (పి టి ఐ)

జాంబియాలో సిమెంటు చక్కెర ఫ్యాక్టరీల ఏర్పాటుకు భారతదేశం సహాయం చేసే అవకాశాలు కానవస్తున్నవి

జాంబియా ప్రధాన ఉపాధ్యక్షుడు జాంబియా ప్రధాని కెనిత్ కౌండా అబిడ్జాన్‌చేతో ఇష్టాగోష్ఠి జరిపి గత వర్షంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తున్నది లసంగాలు కొల్బరి పంటలను పండిస్తున్న జాంబియా ఇప్పుడు చెరకు ఉత్పత్తిని పారంభించింది

అనకపమయ్యే వ్యయంలో చక్కెర ఉత్పత్తిలో పరిజ్ఞాన సహాయాన్ని కూడా భారత దేశం చేయగలదని ఈ దర్శన సందర్భంగా భారత ప్రతినిధివర్గం తెలియజేసింది

సహాయక కార్యక్రమాల కింద ఢిల్లీ నుండి జాంబియా ప్రస్తుతం సిమెంటు దిగుమతి చేసుకుంటున్నది సిమెంటు ఉత్పత్తికి అవసరమయ్యే ముడిపదార్థాలు ఇక్కడ లభ్యమవుతున్నందువల్ల సిమెంటు పరిశ్రమను స్థాపించేందుకు సహకరించవలసినదన్న మన హామీని గురించి జాంబియా ప్రభుత్వం యోచిస్తున్నది

సాంకేతిక విద్యను బోధించే మన ఉపాధ్యాయుల సహాయాన్ని జాంబియా కోరినట్టు తెలుస్తున్నది

జాంబియా జాంబియాలు విశ్వవిద్యాలయం జాంబియా ఏర్పడిన తరువాత ఈ దేశంలో నిర్మించిన తొలి భారత రాష్ట్రపతి శ్రీ వి వి గిరియే

జాంబియా ఆవిర్భవించిన ఎనిమిది సంవత్సరాలలో పొందించిన వగతిని రాష్ట్రపతి శ్రీ వి వి గిరి తలకించారు

పర్యటన ప్రాంతంలో వయసు మళ్ళినవారి నివాసం కోసం కట్టిన ఎత్తైన భవనాలను సాధారణ వ్యక్తులు చవక అద్దెగృహాలను శ్రీ గిరి సందర్శించారు ప్రతి పౌరునికి 25 రూపాయలు (25 జాంబియా విలువగలవి) నామమాత్రపు అద్దెకు ఇక్కడగృహ వసతి లభిస్తుంది వయస్సు మళ్ళినవారికి వసతి సౌకర్యాలు, తిండి ఉచితంగా లభిస్తాయి

హిందూమహాసముద్ర ప్రాంతంలో శాంతిరక్షణ

హిందూమహాసముద్ర ప్రాంతంలో అగ్ర రాజ్యాల మధ్య వైరుధ్యానికి అవకాశమిలకా చేయాలని రాష్ట్రపతి శ్రీ వి వి గిరి సూచించారు

ఈ ప్రాంతంలో ఉద్రిక్తత ఏర్పడకుండా మనం జాగ్రత్త పడాలని జాంబియా ఉపాధ్యక్షుడు అనగొర్వాన్ చేసినవిందులో చిన్న ప్రసంగిస్తూ శ్రీ గిరి అన్నారు

హిందూ మహాసముద్ర తీర దేశాలు ఇన్నాళ్ళు పరిపాలన నుండి ఇప్పుడు విముక్తిపొందాయనీ సామ్రాజ్యవాద దేశాలు వీరిలో పాదుకొల్పిన అవమర్యాదలను యీ దేశాలు ఇప్పుడు గుర్తుకుతెచ్చుకున్నాయనీ ఆయన అన్నారు జాంబియా దూరం హిందూమహాసముద్రం ఆవరించి ఉన్న విషయం పాఠకులకు విదితమే.

వరక జాతీయాలు శాంతియుత సహకారాలకు మాత్రమే హిందూ మహాసముద్రాన్ని ఉపయోగించుకోవాలని ఈ ప్రాంతంలో శాంతి పరిరక్షణకు మనం దృఢ నిశ్చయంతో ఉండాలని శ్రీ గిరి అన్నారు

రాష్ట్రపతికి అఖండ స్వాగతం

శ్రీ గిరికి జాంబియా వి మాన్యతలలో నిన్న ఉదయం అఖండ స్వాగతము జరిగింది వేలాది మంది ప్రజలు దారిపొడుగునా వారుకు గీరిఉన్నారు

భారతదేశ వజ్రాకలకు ఆదేశం అర్థశాతివృద్ధికి దోహదం చేసాయనీ, భారత దేశంనుండి నేర్చుకోవలసినదెంతో ఉన్నదని శ్రీ గిరికి స్వాగతంపలుకుతూ జాంబియా ఉపాధ్యక్షుడు అంటే అన్నారు అగ్రరాజ్యాలపై ఆధారపడడం మంచిది కాదని ఆయన అభిప్రాయపడారు

అంతకుముందు దారుస్సలామ్‌లో కూడా శ్రీ గిరికి అఖండ స్వాగతం లభించింది ఇక్కడి నుండి ప్రధాని రిపబ్లిక్ కలాలా వెంటరాగా రాష్ట్రపతి జాంబియాకు వెళ్ళారు

క్రీడా భూమి

అఖిలభారత వై.ఎం.సి.ఎ బాస్కెట్‌బాల్ పోటీలకు హైదరాబాద్ జట్టు

హైదరాబాద్ సెప్టెంబర్ 30 (పి టి ఐ)

అక్టోబరు 4 నుండి కేరళలోని అలెప్పీలో జరిగే అఖిల భారత వై ఎం సి ఎ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే హైదరాబాద్ వై ఎం. సి ఎ జట్టుకు మార్క్ పాట్రిక్ నాయకత్వం వహిస్తారు

జట్టులోని ఇతర సభ్యులు: వి: ఎస్ ఎం శ్రీనివాసన్, ఎ ఎ జబ్బార్, టి కృష్ణకుమార్ రెడ్డి, పి వి విజయ్, ఎం భాగ్యారావు సి హెచ్ విక్టర్‌పాల్, వీరయ్యకుమార్, కె సుధాకరరెడ్డి వి నంద దేశ్వర్, చక్రపాణి శాన్యూల్‌జాన్సన్ కుమార్

అప్పాసాహెబ్ కలాంకర్ జట్టుకు మేనేజరు కోచుగాను ఉంటారు ఈ జట్టు రేపు ఆదివారంనుండి బయలుదేరివెళ్ళుతుంది

క్రికెట్ కంట్రోల్ బోర్డ్ అధ్యక్షుడిగా రంగా

కలకత్తా సెప్టెంబర్ 30 (పి టి ఐ యు ఎన్ ఐ)

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడిగా శ్రీ పి ఎన్ రంగా నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈయన మూడేళ్ళపాటు ఈ పదవిలో ఉంటారు ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు దిన్నస్వామి, టి సి మహాలింగం ఎస్ కె లాంగేడీ ఎన్ సి మలహోత్రా ఆర్. వి బహా ఎన్నికయ్యారు, గౌరవ కార్యదర్శిగా శ్రీ ఎం వి చందీగాడ్కర్ సహాయగౌరవ కార్యదర్శిగా శ్రీ గులాంఅహ్మద్ గౌరవ కోశాధికారిగా శ్రీ ఎం. ఎ చిదంబరం తిరిగి ఎన్నికయ్యారు

సెలక్షన్ బోర్డు అధ్యక్షుడుగా శ్రీ సి డి గోపినాథ్ తిరిగి ఎన్నికయ్యారు సభ్యులుగా శ్రీయుతులు హెచ్ టి రవి ఎం ఎల్ జయసింహ, కె ఎం కెర్సీ సుంకర్ రావు ఎన్నికయ్యారు

ఉస్మానియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్

మీరట్ సెప్టెంబర్ 30 (పి టి ఐ)

పైనల్స్‌లో మహాజన్ ఆంధ్రవిశ్వవిద్యాలయం వివిధ్యాలయ టీమ్ మ్యాచిలో ఓడించి ఉస్మానియా యూనివర్సిటీ నేడు అఖిల భారత టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను సాధించింది

స్త్రీల పోటీలో జాంబాజ్ యూనివర్సిటీ ఢి

ఆంధ్రభూమి వివిధ వార్షికసంచిక

ఆదివారం 1-10-1972

నాటి మన తెలంగాణా

—"విశ్వమిత్ర"

క్రందిముందు జరిగిపోతున్న మార్పులు మనకు అంత పెద్ద మార్పులనిపించవు కేవలంపాతిక, ముప్పైసంవత్సరాలలో మానవజాతి సహస్రాబ్దాల చరిత్రలో ఇది ఏపాటిది. ఒక దేశంలో ఒక ప్రాంతంలో జరిగిన మార్పులను బాగా తీవ్రతను సమకాలికులు గ్రహించడం కష్టం. మన తెలంగాణా ప్రాంతంలోని నేటి యథార్థానికి యిదే వర్తిస్తుంది. నిజాం నిరంకుశ పాలన, తెలుగు భాషా సంస్కృతుల దీనస్థితి ఉర్దూ భాష ప్రాబల్యం, గ్రామాలలో పట్టాదారి, జాగీర్దార్, దేశముఖుల దౌర్జన్యాలు- ఇలాంటివన్నీ ఈనాడు మన తెలంగాణాలోని హైస్కూళ్ళలో కాలేజీలలో చదువుకుంటున్న విద్యార్థులకూ, యువతీయువకులకూ అప్పుడేజరిగిన గతవిషయం లయాయి

నర్గిగా పాతికేళ్ళనాడు మన తెలంగాణా జిల్లాలలో నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతు సాయుధ పోరాటం ఒకటి జరిగింది దానికి అవాటి నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం వహించాయి ఈ పోరాటం మంచి, చెడ్డల విషయంలో పాఠకులంతా నా అభిప్రాయానికే అభిమానిస్తారని నేను అనను. ఎవరి అభిప్రాయాలు వారివి వుంటాయి. చరిత్రకారుడిని నిగ్గు దేల్చుతుంది కాని ఒక్క మాట మాత్రం చెబుతాను అదేమంటే నిర్దాక్షిణ్యమైన తెలంగాణా ప్రజా జీవితంలో అంతటి సమూలమైన మార్పు తెచ్చిన మహాపర్యవసానం మరొకటిలేదు దున్నేవాడికే భూమి అన్న నినాదాన్ని తెలంగాణాకు, ఆంధ్రదేశానికే పరిచయం చేసిన ఉద్యమంగానీ, ప్రజా పోరాటంగానీ అదే "నీ జీవితం (జానీసను) దొరా, జాల్మాత్ (జాగ్రత్త మొక్కుతా) దొరా" అన్నమాట ఈనాడు తెలంగాణా గ్రామసీమలో ఎక్కడా (ఎక్కడో తప్ప) వినవడటల లేదంటే అది ఆ ఉద్యమం చలవే తెలంగాణా భాషమ, తెలుగు భాషమే ('నైజాంభాషం కాదు') అని తలెత్తుకు తిరగ గలుగుతున్నామంటే. అది తెలంగాణా ఆంధ్రోద్యమం పెట్టిన భిక్షే తెలంగాణా ప్రజా జీవితం అన్ని రంగాలమీద, మన భాషా, సంస్కృతులమీద ఆ ఉద్యమమూ, తెలంగాణా సాయుధ పోరాటమూ కలిగించిన ప్రభావం అపారం కొంత కాలమేసాగినా, స్టేజ్ బ్యాంగెన్ సత్యాగ్రహమూ, ఆర్య సమాజ్ సత్యాగ్రహమూ మన తెలంగాణా జీవితంలో కొంత సంచలనం కలిగించిన మాట కాదనను. కాని అవి పట్టణాలకు మాత్రమే పరిమితి మయాయి. మన గ్రామ ప్రాంతాల జీవితాన్ని అవి ప్రభావితం చేయలేక పోయాయి.

నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభ చరిత్ర గానీ, తెలంగాణా సాయుధపోరాట చరిత్ర గానీ రాయగల జాణ్ణికాదు నా జ్ఞాపకాల్లో పాత తరంవారికి కొత్త ఏమీ కనిపించదు కాని కొత్త తరంవారికి మాత్రం నే చెప్పేది ఆచ్చితంగా కొత్తేనంటాను

30-35 ఏళ్ళనాడు మన తెలంగాణా యిలా వుండేదిగదా అని దిగ్భ్రాంతంగా నైనా అర్థంచేసుకొనేందుకు, మన ప్రాంత ప్రజా ఉద్యమ చరిత్రను అధ్యయనం చేసేందుకు నా జ్ఞాపకాలు వారిని పురిగొల్పితే అది చాలు...

"తెలంగీ-బేఫంగీ"

1935 ఆ దరిదాపుల్లో నేను ఖమ్మం హైస్కూల్‌లో చదివాను ఈ సందర్భంలో ఒక మాట. ఆ రోజులో ఖమ్మం వరంగల్ జిలిసి ఒకే జిలాగా ఉండేవి మొత్తం జిలాకు మూడో నాలుగో హైస్కూళ్ళు హనుమకొండలో ఒక ఇంటర్మీడియేట్ కాలేజీ మాత్రం వుండేది మొత్తానికి పరిపక్వ రాయి లన్నా, ఇంటర్ వెలిగించాలన్నా ప్రిన్సిపాలు సరిహద్దులోవున్న వదిరను చి. పతిక అనకుండా అక్కడనుంచీ వచ్చి ఈ మా తాలూకాకు పోలీసులు గుర్తాలయం మీద హామీపా నిమూవేసి వుచేశారు. రైలు బండి అరగుండు మీద ఎప్పుడూ ఒకరో ఇద్దరో (మప్టీలో) తిష్టవేసి వుండేవాళ్ళు రైలు బండికి ఎక్కి వెళ్ళేవాళ్ళందరి పేరు రాసుకొనేవారు వారి పని నాకనటికి వదమూ దేశో సర్వాలగోళ్-మిడిల్ స్కూల్ విద్యార్థులు రోజూ రైలు బండిన ఎక్కినందుకు ఆ రోజుల్లోనే నా చేతి మీదుగా పోలీసు చిట్టాలోకి ఎక్కింది ఆనాడే జాతీయతను పెద్ద "సియాసి అడ్డీ" కింద రాజకీయవాది జమకట్టారు 1948లో నన్ను వరంగల్‌లో అరెస్టుచేసినప్పుడు స్పెషల్ మేజిస్ట్రేటు ముందు పి పి మహాశయుడు నా గురించి ఈ సంగతే వెళ్ళబెట్టాడు

అగడ్తలు - అడ్డగోడలు

జాతులు బందిఖానా అని జారి సు రష్యాకు లెనిన్ పేరు పెట్టారు. తూచాడు ఆనాటి సోవియట్ సంస్థానానికి పూర్తిగా సరిపోతుంది మూడు భాషా ప్రాంతాలతో కూడిన స్వతంత్ర రాజ్యం అది అంటే, ఆంగ్ల పాలకులు తొలుతకెల్లా పెద్ద తొలి రాజ్యం. సొంత అధికార భాష (ఉర్దూ, సొంత సిక్కా (భార్మిదార్ రూపాయి), సొంత తంతి, తపాలా, సొంత రైల్వే మొదట్లో దీనిపేరు యస్. టీ. యస్. ఆర్. తరువాత యస్. యస్ ఆర్. అయింది దోర్నకల్ జంక్షన్‌లో వున్న ఫయ్ ఓవర్ బిడ్జి పాలమీద మూడండి, యస్ టి యస్ ఆర్. అన్న అక్షరాలు మీకు పేటికి - కనిపిస్తాయి) మొదలయిన సమస్త హంగులూ అలాటాలూ దానికి వుండేవి. స్వతంత్ర రాజ్యాల సరిహద్దులో కస్టమ్స్ శాఖ పనిచేస్తూ వుంటుంది. ఇటు నుంచి అటూ, అటునుంచి యిటూ వచ్చే పోయేవాళ్ళను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేస్తుంటారు బైటి సరుకులేమన్నా కనిపిస్తే, వట్టుకొని సుంకం వసూలు చేస్తారు.

విద్యార్థి సంఘం లైబ్రరీ అని వుండేది. పొంచి, కాయ పట్టడిలాంటి చారిత్రక నవలలూ అన్ని అవార్డు పరిశోధక నవలలూ భారతి కృష్ణాపత్రికలాంటి కొన్ని వార, మాస పత్రికలూ ఆంధ్ర పత్రిక, కీర్తిశేషులు సురవరం ప్రతాపరెడ్డి గారి "గోలకొండ" (అప్పుడిది దైనందిన పత్రిక అనకుండా అక్కడనుంచీ వచ్చే ఈ మా తాలూకాకు పోలీసులు అ గ్రంథాలయం మీద హామీపా నిమూవేసి వు చేశారు. లైబ్రరీ అరగుండు మీద ఎప్పుడూ ఒకరో ఇద్దరో (మప్టీలో) తిష్టవేసి వుండేవాళ్ళు లైబ్రరికి ఎచ్చి వెళ్ళేవాళ్ళందరి పేరు రాసుకొనేవారు వారి పని నాకనటికి వదమూ దేశో సర్వాలగోళ్-మిడిల్ స్కూల్ విద్యార్థులు రోజూ లైబ్రరికి వస్తున్నందుకు ఆ రోజుల్లోనే నా చేతి మీదుగా పోలీసు చిట్టాలోకి ఎక్కింది ఆనాడే జాతీయతను పెద్ద "సియాసి అడ్డీ" కింద రాజకీయవాది జమకట్టారు 1948లో నన్ను వరంగల్‌లో అరెస్టుచేసినప్పుడు స్పెషల్ మేజిస్ట్రేటు ముందు పి పి మహాశయుడు నా గురించి ఈ సంగతే వెళ్ళబెట్టాడు

భాషమీద నిషా

నిజాం ప్రభుత్వానికి తెలుగుభాషంటేవీ కాదు, తెలుగు భాష అంటేనే ఎచ్చెంత అనుమానం. తెలుగు వ్యతిరేకంటే తగని మంట దాశరథి రంగాచారిగారి "మోదుగు పూలు" అన్న నవల చదివారా? ఈమధ్యే ఎచ్చింది, ఏదో తెలుగు వ్యతిక పట్టుకొనపూళోకొచ్చిన పాపానికి. అందులోని కథా నాయకుణ్ణి, గార్డు జాగీరుదారు పోలీసులు చితకబాదేస్తారు మారుమూల గ్రామాలోనే కాదు; ఖమ్మం, వరంగల్‌లాంటి కాసంత అభివృద్ధిచెందిన పట్టణాలోకూడా నిజంగా అలానే వుండేది ఆనాటి పరిస్థితి

ఖమ్మంలో శ్రీ ఆంధ్ర విజ్ఞాన విద్యుత్ ప్రవాహన్యాంధ్ర బాహినియలం. వంపు యజ్ఞ ప్రశ్నలువేసి లక్ష తిప్పలు పెడతారు మహోమనత వహించిన నిజాం ప్రభువులు తమరాజ్యంలోపలా అటుంటో అటూ వేళాను దాన్ని "కరోడ్గిరి" అనేవారు ఆరోజుల్లో కరోడ్గిరిలో చిన్న కానిస్టేబుల్ ఉద్యోగం దొరికినా చాలు- ఆ సంపాదనకు దివ్యదృష్టి వచ్చిన ముషి రాదు చేతులు బాలేవికావు బజబాడ వెళ్ళి కొత్త గుర్రలు కొనుక్కొచ్చుకుంటే ఎర్రపాలెంలో మధ్యలో ఖమ్మంలో ఎక్కడ బడితే అక్కడ 'కరోడ్గిరి' బాళ్ళు మీపెట్టి లన్నీ కెలికి. యించుమించుగా మీ ఒంటి మీద గుడ్డలతోసహా వూడదీయించి సకళ శత్రు వర్యాతం తనిఖీచేసి. ఎకాద్దిపాటి కొత్తవస్తువు కనిపించినా పన్ను వసూలు చేసిగాని వదిలి పెట్టేవాళ్ళు కారు. కరోడ్గిరి బాళ్ళవెంట నా లే పోలీసులూ వుండేవారు కాసంత తమకు గుడ్డలు వేసుకుని. యింత దొక్కుకుంటి వస్తు శాలిగా కనిపిస్తే (ముఖ్యంగా తెలుగు భాషలో మాటాడాతూ వుంటే, పోలీసులు బాళ్ళను నిలేసి ముప్పుతిప్పలు పెట్టేవాళ్ళు "బేజబాదాసే ఆయారే" అని పోలీసు స్టేషన్‌కు లాక్కెళ్ళేవారు ముతక వంచె లాల్చీ కనిపిస్తే నిజాం పోలీసులకు ఎద్దులకి ఎర్రగుడ్డ చూచినట్లయేది "బాంగెసే బాలా" అని ముద్ర తగిలించేవారు. నా స్వానుభవంలో జరిగిన సంగతే చెబుతాను గుంటూరుజిల్లా మంచ చుట్టుపు చూపుగా వచ్చిన మా దూరపు బంధు వొకాయన ఇద్దరు గుడ్డలు వేసుకొచ్చిన మహా పరాధానికి, మూడు రాత్రులూ, మూడు పగళ్ళు ఖమ్మం పోలీసు స్టేషన్‌లో గడిపాడు పాపం

కరోడ్గిరి కచ్చేరీల దగ్గరే స్మగ్లింగ్ మొదలయ్యేది. అప్పుడు అక్కడ ఈ విద్యలో ప్రథమ పాఠాలు నేర్చుకున్నవారు యిప్పుడెక్కడ దక్కడ వున్నారో ఏమో ఆరోజుల్లో నేనూ అవిద్య కాసంత నేర్చుకున్నాను "తా తా టీ" దిత్యారావుగారి కాగడా పతికను మా విద్యార్థి సంఘం లైబ్రరీకి స్మగుల్ చేసాను పవంచ ప్రసిద్ధమైన గోర్కీ "అమ్మ" (నవల) కూడా అలానే సంపాదించి చదివాం.

-(ఇంకా ఉంది)

తెలుగు గద్యంపై స్వాతంత్ర్యోద్యమ ప్రభావం

—సూర్యశ్రీ

మనకు 1947వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య భానూదయం జరిగింది అప్పటితో భారతదేశాన్ని ఆవరించుకొనిఉన్న దాస్యతమిరాలు పటాపంచలు పోయాయి పినుపీఠిలో భారత స్వాతంత్ర్య పతాకం ఉన్నతోన్నతంగా ఎగురుతూ సముజ్జ్వలస్వేచ్ఛా నాట్య విన్యాసాలు ప్రదర్శించడం ప్రారంభించింది ఈనాటికి పరి సంవత్సరాల ప్రాయాన్ని అందుకున్న స్వతంత్ర భారత లక్ష్మి రజతోత్సవం చేసుకుంటూంది.

సమాజం యొక్క ఉపేక్షగాలేచి స్వాతంత్ర్యంకోసం ఆవిసున్న రోజుల్లో సమాజంలో భాగస్వామి అయిన సాహిత్య సాధకుడు కూడా పాలుపంచుకోకుండా ఉండలేదు. సమాజంలో కలిగినమార్పులూ పేర్పులూవతవనాలు ఉత్తానాలు సాహిత్యంలో కూడాపొడయాపక మానవు ఆ సవ దృష్టిగల రచయిత సమాజాన్ని. సాగుతున్న చరిత్రమూ సమ్మగా లోకనం చేసి తన రచనలో పొందుపరుస్తాడు ఇటువంటప్పుడు సాహిత్యం సమాజానికి ప్రతిబింబం మాత్రమే కాగలుగుతుంది కాని సాహిత్యకారుడు అంతటితోనే ఆగిపోడు. రాబోయే సంగతుల వెన్నింటినో తన కాంత దర్శిత్వంద్వారా దర్శిస్తాడు రావలసిన పరిణామాల్ని తన రచనలో ధ్వనింపజేస్తాడు ఒక్కొక్కప్పుడుముక్తకంఠంతో చెప్పి చెప్పకుండా ఇటువంటప్పుడు సాహిత్యం సమాజాన్ని ముందుకు నడిపించే కర్తవ్యం కోదించేదీకూడా కాగలుగుతుంది అప్పుడు సాహిత్య సాధకుడు సౌందర్యోపాసకుడు మాత్రమే కాదు-జాతి జాగృతికి సైతాళికుడు కూడా అవుతున్నాడు

1857వ సంవత్సరంలో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం జరిగింది. దానికి ఇతరులేం పేరు పెట్టినా దాని స్వాతంత్ర్య సంగ్రామంగానే పరిగణించడం చరిత్ర నేర్చిన సత్యం ఆ తరువాత దేశంలో నలువైపులా స్వాతంత్ర్య కాంక్ష పెరుగుతూ వచ్చింది, ఇరవయ్యో శతాబ్ది ప్రారంభించేసరికి అ కాంక్ష ఒక అవతారాన్ని దిద్దుకుంటూ వచ్చింది నందు నాయకులూ రాజకీయ నాయకులూ సాగినున్న ప్రభారానికి తోడుగా, మంచి బలమైన గొంతుకతో కవికుమారులు స్వేచ్ఛాగానం చెయ్యడం ప్రారంభిం చారు. సన్నివేశమైన వారి గానం స్వర్ణచ్ఛద లాంటి కలకి సముతేజాన్ని కలిగించింది. సమవేళాల్లో సముదాత్తమయిన ఆవేశాన్ని కలిగించింది

మరి పదన రచనలలోనే స్వాతంత్ర్యోద్యమానికి రూపు దిద్దిన ఉద్దండులెందరో ఉన్నారు సబలో వారి రచనలు గానం చెయ్యబడక పోవచ్చుగాని, ఆ నాటి సామాజికుల గుండెలో స్పందింపకపోలేదు. వారికి వేడినీ, వాడనీ కలిగింపక పోలేదు

